# పాటల సంఖ్య తెలపు పట్టిక


| నెం. | పాట | నెం. | పాట |
|---|---|---|---|
| 1. | ఘనమైన | 39. | సర్వశక్తిమంతుడా |
| 2. | దివ్యమైన | 40. | స్తుతి నేను |
| 3. | స్తుతి స్తోత్రార్హుడా | 41. | జీవము ఉన్న |
| 4. | ఎడబాయని | 42. | ఓ దైవమా |
| 5. | నీ దీర్ఘశాంతమే | 43. | శ్రమలైనా |
| 6. | నా హృదయం | 44. | న్నను ప్రేమించినావు |
| 7 | అనంతుడా | 45. | నా ప్రార్ధన |
| 8. | జయించిన యేసయ్య | 46. | నీవే నీవే ఆశ్చర్య |
| 9. | నీ పాదాలే శరణం | 47. | నా ఆధారము |
| 10. | నా అవసరాల కొరకు | 48. | యేసయ్యా నిన్ను |
| 11. | నన్ను పిలిచినవాడు | 49. | కన్నులెత్తుచున్నాను |
| 12. | యెహోవా నా కాపరి | 50. | యెహోవా యీరే |
| 13. | చెల్లెమ్మా నా చెల్లెమ్మా | 51. | కనుమరుగై |
| 14. | దయగలిగిన యేసయ్యా | 52. | సింహాసనాసీనుడా |
| 15. | నా సంపదల గనివి | 53. | ప్రభువా నా ఆశ |
| 16. | సన్నుతించెదను | 54. | శ్రీమంతుడా |
| 17. | కోకొల్లలుగా | 55. | నేను నిన్ను వేడు |
| 18. | సాగిపోదుము | 56. | నీ కృపయే |
| 19. | ఆరాధించెద | 57. | మాట ఇచ్చితిని |
| 20. | మధురం మధురం | 58. | అతివర్ణనాతీతుడా |
| 21. | నా సిలువను నేను | 59. | కరుణామయుడా |
| 22. | నిన్ను తలచి | 60. | నీలోనే నేను |
| 23. | దిగులు చెందకే | 61. | నీవే నీవే నా ప్రాణ |
| 24. | నిన్న నేడు రేపు ఒక్కటే | 62. | నను కాయుము |
| 25. | దుమ్మును ధూళిని | 63. | స్నేహమా |
| 26. | ఉన్నతమైనది | 64. | ఎబినేజరా |
| 27. | నేను పాడుచు | 65. | యేసయ్యా నా అతి |
| 28. | స్తోత్రార్హుడా | 66. | ప్రభువా నీవు నాతో |
| 29. | ఈ స్థితిలో | 67. | కృపా చూపినా నా |
| 30. | మమతానురాగాలు | 68. | యేసయ్యా నీ రూపు |
| 31. | నా యేసయ్యా | 69. | నా హృదయములో |
| 32. | ఆకాశమందు | 70. | యేసయ్యా నన్ను |
| 33. | పరవశించుచున్నది | 71. | సాయంత్రము |
| 34. | బ్రతిమాలుచున్నది | 72. | మహిమా స్వరూపుడా |
| 35. | జయశీలుడా | 73. | నా కొరకే సిలువలో |
| 36. | మనసా నీకెందుకే | 74. | నా జన్మ ధన్యమాయెను= |
| 37. | జగములనేలే | 75. | యేసు రక్తము |
| 38. | మహాదేవుడా | 76. | పరలోకములో |

# 1. ఘనమైన యేసయ్యా

పల్లవి: ఘనమైన నా యేసయ్యా
బహు ఆశ్చర్యములు నీ ఘనకార్యములు ॥ 2 ॥
నా శిరము వంచి స్తుతియింతును
నీ కృపాసత్యములను ప్రకటింతును ॥ 2 ॥

అ.చ: ఏమని వర్ణించెదను నీ ప్రేమను
నేనెన్నని ప్రకటించెదను నీ కార్యములు ॥ 2 ॥

1. నీ చేతి పనులే కనిపించే ఈ సృష్టి సౌందర్యము
నీ ఉన్నతమైన ఉద్దేశ్యమే మంటి నుండి నరుని నిర్మాణము ॥ 2 ॥
ఒకని నుండి ప్రతి వంశమును సృష్టించినావయ్యా ॥ 2 ॥
తరతరములుగా మనుష్యులను పోషించుచున్నావయ్యా॥2॥
॥ ఘనమైన ॥

2. మహోన్నతమైన సంకల్పమే పరమును వీడిన నీ త్యాగము
నీ శాశ్వత ప్రేమ సమర్పణయే కలువరి సిలువలో బలియాగము ॥ 2 ॥
మార్గము సత్యము జీవము నీవై - నడిపించుచున్నావయ్యా ॥ 2 ॥
మానవ జాతికి రక్షణ మార్గము చూపించున్నావయ్యా ॥ 2 ॥
॥ ఘనమైన ॥

3. నీ సంఘక్షేమముకై సంచకరువుగా పరిశుద్ధాత్మని ఆగమనము
నీ అద్భుతమైన కార్యములే నీవు ఇచ్చినా కృపావరములు ॥ 2 ॥
పరిపూర్ణతకై పరిశుద్ధులకు ఉపదేశక్రమమును ఇచ్చావయ్యా ॥ 2 ॥
స్వాస్థ్యమైన జనులకు మహిమనగరము నిర్మించుచున్నావయ్యా ॥ 2 ॥
॥ ఘనమైన ॥

# 2. దివ్యమైన

పల్లవి: దివ్యమైన నీ ప్రేమతో ఓ... ఓ... ఓ...
ధూళినైన నన్ను ప్రేమించు చుంటివే
యేసయ్యా మిన్నలినైన నన్నూ మరువలేదయ్యా
యేసయ్యా నీకన్న నాకు ఇలలో ఎవరు లేరయ్యా

1. రోగినైన నేను రోదించుచుండగా
మరణమే నాముందు నిలిచియుండగా ॥ 2 ॥
వైధ్యులకే వైధ్యుడా నిన్ను నేను వేడగా ॥ 2॥
మరణపడక నుండి నన్ను లేపి నావయ్యా ॥ 2 ॥
॥ యేసయ్య ॥

2. నా శత్రువే నన్ను చూచి నవ్వుచుండగా
క్రింద పడిపోతినని అతిశయించగా ॥ 2 ॥
రాజులకే రాజా - నేను నిన్ను పిలువగా ॥ 2 ॥
శత్రువును ఓడించి జయమునిచ్చి నావే ॥ 2 ॥
॥ యేసయ్య ॥

3. నీవు ఉన్నావు గనుక బ్రతుకు చుంటినీ
మనసార నిన్ను నేను హత్తుకుంటినీ ॥ 2 ॥
నా ప్రియ నేస్తమా - నీతో నే చెలిమి చేసి ॥ 2 ॥
కడవరకు నేను నిన్ను వెంబడింతునయ్యా ॥ 2 ॥
॥ యేసయ్య ॥

## 3. స్తుతి స్తోత్రార్హుడా

పల్లవి: స్తుతి స్తోత్రార్హుడా యేసయ్యా
తరతరములకు పూజ్యుడా
స్తుతి ఆరాధన నీకేనయ్యా
యుగయుగములకు ఆరాధ్యుడా ॥2॥

అ.ప: వందనం.... వందనం యేసు రాజా నీకే నా వందనం ॥2॥

1. నలిగిన నాహృదయం దృఢపరచి
శ్రమల సంకెళ్లను తొలగించితివి ॥2॥
దు:ఖ దినమున ఓదార్చి
ఉల్లాస వస్త్రమును ధరియింపజేసితివి ॥2॥
॥వందనం॥

2. దీవెన వర్షములు నాపై కురిపించి
మోడైన నాబ్రతుకు చిగురింపజేసితివి ॥2॥
తోటమాలివై నను గాచి
ఆత్మ ఫలముతో ఫలియింపజేసితివి ॥2॥
॥వందనం॥

3. ఒంటరినైన నన్ను వేలకొలదిగజేసి
నిత్యమైన వాత్సల్యం నాపై చూపితివి ॥2॥
నిత్యనిబంధన నాతో చేసి
శోభాతిశయముగ నను మార్చితివి ॥2॥
॥వందనం॥

# 4. ఎడబాయనీ

పల్లవి: ఎడబాయనీ నీ కృపా
నను విడువదు ఎన్నటికీ ॥ 2 ॥
యేసయ్యా నీ ప్రేమానురాగం
నను కాయును అనుక్షణం ॥ 2 ॥

1. శోకపు లోయలలో - కష్టాల కడగండ్లలో
కడలేని కడలిలో - నిరాశ నిస్పృహలో ॥ 2 ॥
అర్థమేకాని ఈ జీవితం - ఇక వ్యర్ధమని నేననుకొనగ ॥ 2 ॥
కృపా కనికరముగల దేవా - నా కష్టాల కడలిని దాటించితివి ॥ 2 ॥
॥ ఎడబాయని ॥

2. విశ్వాసపోరాటములో - ఎదురాయె శోధనలు
లోకాశల అలజడిలో - సడలితి విశ్వాసములో ॥ 2 ॥
దుష్టుల క్షేమమునేచూచి - ఇక నీతి వ్యర్ధమని అనుకొనగ ॥ 2 ॥
దీర్ఘశాంతముతో దేవా - నా చేయి విడువక నడిపించితివి ॥ 2 ॥
॥ ఎడబాయని ॥

3. నీ సేవలో ఎదురైనా - ఎన్నో సమస్యలలో
నా బలమును చూచుకొని - నిరాశ చెందితిని ॥ 2 ॥
భారమైన ఈ సేవను ఇక చేయలేనని అనుకొనగ ॥ 2 ॥
ప్రధాన యాజకుడా యేసు నీ అనుభవాలతో బలపరచితివి ॥ 2 ॥
॥ ఎడబాయని ॥

## 5. నీ దీర్ఘశాంతమే

పల్లవి: నీ దీర్ఘశాంతమే - నా హృదయానికి ధైర్యము
నీ కరుణా కటాక్షములే - నా బ్రతుకుకు ఆధారము ॥ 2 ॥

అ.ప: యేసయ్యా కనిపించరే
నీలాగ ప్రేమించే వారెవ్వరూ ॥ 2 ॥

1. కడుపేద స్థితిలోనా - కరువేనా బంధువాయెనూ
వయసొచ్చినతరుణములో - వస్త్రహీనతే కృంగదీసెను ॥ 2 ॥
ఏ ఆధారము కనిపించని - నా బ్రతుకులో ॥ 2 ॥
ఐశ్వర్యవంతుడ - నన్నాదుకున్నావు ॥ 2 ॥

అ.ప: యేసయ్యా కనిపించరే
నీలాగ దీవించే వారెవ్వరూ ॥ 2॥

॥ నీ దీర్ఘ ॥

2. ఈ లోక జ్ఞానులలో - వెర్రివానిగా ఉంటిని
ఎన్నికైన వారిలో - వ్యర్థునిగా మిగిలిఉంటిని ॥ 2 ॥
తృణీకరింపబడినా - నా బ్రతుకునూ ॥ 2 ॥
కరుణా సంపన్నుడవై - ఆదుకున్నావు ॥ 2 ॥

అ.ప: యేసయ్యా కనిపించరే
నీలాగ కృప చూపే వారెవ్వరూ ॥ 2॥

॥ నీ దీర్ఘ ॥

3. నా ప్రాణమునాలో - కృంగియున్న సమయములో
జీవముగల నీ కొరకై - నా ప్రాణము పరితపించెను ॥ 2 ॥
మధురమైన నీ - సహవాసముతో ॥ 2 ॥
నా జీవనాధుడా - నీ మమతను పంచావు ॥ 2 ॥

అ.ప: యేసయ్యా కనిపించరే
నీలాంటి జీవముగల దేవుడెవ్వరు ॥ 2॥

॥ నీ దీర్ఘ ॥

# 6. నా హృదయం

పల్లవి: నా హృదయం అర్పించి - నిను ఆరాధింతునూ ॥ 2 ॥
సార్వభౌముడా - నీ సన్నిధిలో ॥ 2 ॥

అ.ప.: ఆరాధనా...... ఆరాధనా......
సర్వసత్యమంతుడా...... ఆరాధనా ॥ 2 ॥
॥ నా హృదయం ॥

1. అదృశ్య దేవుని రూపుడవూ నీవేనయ్యా
సర్వసృష్టికి మూలాధారము నీవేనయ్యా ॥ 2 ॥
మొదటి వాడవు - కడపటివాడవు ॥ 2 ॥
కలిగియున్నవి ఏవైనా నీవలనే కలిగెను ॥ 2 ॥
॥ నా హృదయం ॥

2. ఉన్నవాడవు అనువాడవు నీవేనయ్యా
సజీవులకు దేవుడవు నీవేనయ్యా ॥ 2 ॥
సర్వోన్నతుడా సర్వశక్తిమంతుడా ॥ 2 ॥
సకలాశీర్వాదములన్నియు నీవలనే కలుగును ॥ 2 ॥
॥ నా హృదయం ॥

3. శాంతి ప్రధాతవు - షాలేమురాజువు నీవేనయ్యా
సర్వరోగములు తొలగించే దేవుడ నీవయ్యా ॥ 2 ॥
పరమ వైద్యుడా - నా ప్రాణనాధుడా ॥ 2 ॥
శాంతి సమాధానములు నీవలనే కలుగును ॥ 2 ॥
॥ నా హృదయం ॥

## 7. అనంతుడా

పల్లవి: అనంతుడా ఆదరించె యేసయ్యా
ఆకాశమందు - నీవు తప్ప నాకు
ఇంకెవరూ - ఉన్నారయ్యా ॥ 2 ॥

అ.ప: అనురాగ నిలయుడా - ఐశ్వర్యవంతుడా
కనికరా పూర్ణుడా - నా యేసయ్యా ॥ 2 ॥

1. కష్టాల కొలిమిలో - నీకిష్టమైన రూపుచేసి
నీచేతి స్పర్శతో - ప్రతిక్షణము నన్ను ఆదరించి ॥ 2 ॥
మహిమా స్వరూపుడా - నా చేయి విడువక ॥ 2 ॥
అనురాగము నాపై చూపించుచుంటివే ॥ 1 ॥
॥ అనురాగ ॥

2. శత్రువుపై సమరములో - రథసారథివై నడిపినావు
నీనియమాలను నేర్పించి - శత్రువును ఓడించినావు ॥ 2 ॥
విజయ సమరయోధుడా - నాకు జయమునిచ్చి ॥ 2 ॥
విజయోత్సవాలతో - ఊరేగించుచున్నావు ॥ 1 ॥
॥ అనురాగ ॥

3. విడువక నను ప్రేమించే - నిజ స్నేహితుడై నిలిచినావు
నీ హస్తబలముతో - అగాదాలు దాటించినావు ॥ 2 ॥
నీ సన్నిధి కాంతిలో - నను తేజరిల్లచేసి ॥ 2 ॥
ఆనంద నగరికై - సిద్ధపరచుచున్నావు ॥ 1 ॥
॥ అనురాగ ॥

# 8. జయించిన యేసయ్యా

పల్లవి:- జయించిన యేసయ్యా నీ తోడు చాలు
బలహీనతలో నీ కృప చాలు ॥ 2 ॥
లోకమంత ఒకటై నను వేరుచేసినా
అక్షయతను కోరే నీ చెలిమి చాలు ॥ 2 ॥

అ.పల్లవి: నీతోడు చాలయ్యా - నాకు నీ కృప చాలయ్యా ॥ 2 ॥

1. పాపలోక అగాధాలలో పడనీయక చేయి పట్టి
స్వార్ధ ప్రియుల లోకములో స్నేహబంధమైనావు ॥ 2 ॥
ప్రేమ చూపే ప్రాణేశ్వరుడా నిన్ను మరువలేను
నీ తోడు లేకుండా నేను బ్రతుకలేను ॥ 2 ॥

॥ జయించిన ॥

2. అంధకార లోకమందు నా వెలుగు దీపమై
హతమార్చే ఆపదలో ఆశ్రయపురమైనావు ॥ 2 ॥
ఆదుకున్న ఆశ్రయుడ నిన్ను మరువలేను
నీతోడు లేకుండ నేను బ్రతుకలేను ॥ 2 ॥

॥ జయించిన ॥

3. నీళ్ళు లేని ఎడారిలో జీవజలము నీవై
నిలువ నీడలేని నాకు నిత్య నివాసమైనావు ॥ 2 ॥
నీడనిచ్చిన నిఖిలేశ్వరుడా నిన్ను మరువలేను
నీతోడు లేకుండ నేను బ్రతుకలేను ॥ 2 ॥

॥ జయించిన ॥

# 9. నీ పాదాలే నాకు శరణం

పల్లవి:- నీ పాదాలే నాకు శరణం
యేసయ్యా నీవే ఆధారము
నా.... ఆశ్రయపురము
ఎత్తైన కోటవు నీవేనయ్యా
నాదాగుచోటు నీవే యేసయ్యా

అ.ప:- శరణం శరణం శరణం నీవే శరణం యేసయ్యా

1. అలసిన సమయములో ఆశ్రయించితి నీ పాదసన్నిధి ॥2॥
నా ఆశ్రయుడా నీకన్న నాకు కనిపించదే వేరొక ఆశ్రయము ॥2॥
కనిపించదే వేరొక ఆశ్రయము ॥2॥
॥శరణం॥

2. ఇరుకు ఇబ్బందులలో చూచుచుంటిని నీవైపు నేను ॥2॥
నా పోషకుడా నీకన్ననాకు కనిపించరే వేరొక పోషకుడు ॥2॥
కనిపించరే వేరొక పోషకుడు ॥2॥
॥శరణం॥

3. సాతాను శోధనలో పరుగెత్తితిని నీ వాక్కు కొరకు ॥2॥
నా జయశీలుడ నీకన్న నాకు కనిపించరే జయమును ఇచ్చే వేరొకరు ॥2॥
కనిపించరే జయమునిచ్చే వేరొకరు ॥2॥
॥శరణం॥

# 10. నా అవసరాల కొరకు

పల్లవి:- నా అవసరాల కొరకు - నీ వైపు చూచినపుడు
తీర్చినావు ప్రభువా - నా అవసరాలను
మరువలేను దేవా నీ మేలులెన్నటికి ॥ 2 ॥

1. రాజుల పిల్లలైనా దరిద్రులై తిరుగునేమో ఇలలో
సింహాపు పిల్లలైనా ఆకలితో అలమటించునేమో ॥ 2 ॥
ఘనమైన దేవుడా నీవైపు చూచినపుడు
సమృద్ధిని ఇచ్చినావులే ॥ 2 ॥
నా యేసయ్యా సమృద్ధిని ఇచ్చినావులే
॥ నా అవసరాల ॥

2. మనుషులను నమ్మితే సిగ్గుపడునేమో ఇలలో
రాజులను ఆశ్రయిస్తే వట్టి చేతులే మిగులునేమో ॥ 2 ॥
నిన్నాశ్రయించిన నా జీవితములో
ఏ మేలు కొదువ లేదులే ॥ 2 ॥
నా యేసయ్యా ఏ మేలు కొదువ లేదులే
॥ నా అవసరాల ॥

3. సిలువ విలువ తెలియక నశియించిరి లోకులెందరో
నిన్నెరుగని నా పితరులు అగ్నిలోన కాలుచుండిరి ॥ 2 ॥
ప్రాణమిచ్చిన యేసయ్యా నీవైపు చూచినపుడు
నిత్యజీవమిచ్చినావులే ॥ 2 ॥
నా యేసయ్యా నిత్యజీవమిచ్చినావులే
॥ నా అవసరాల ॥

# 11. నను పిలిచినవాడు

పల్లవి: నను పిలిచిన వాడు నమ్మదగిన దేవుడు
నను విడువడు ఎన్నడు యెడబాయడు
తన చేతి నీడలో నను దాచును ॥ 2 ॥

1. నా దేవుని చిత్తమనే వృత్తములో
కేంద్ర స్థానము మీద నిలుచున్నాను ॥ 2 ॥
అందుకే నేను క్షేమమును సౌఖ్యమును
అనుభవించుచున్నాను ॥ 2 ॥
॥ నను పిలిచినవాడు ॥

2. నా దేవుని దేహమనే సంఘములో
ఉపదేశ క్రమములో నిలుచున్నాను ॥ 2 ॥
అందుకే నేను జయమును ఐశ్వర్యమును
అనుభవించుచున్నాను ॥ 2 ॥
॥ నను పిలిచినవాడు ॥

3. నా పరిశుద్ధాత్ముని అభిషేకముతో
ఆత్మ అన్యోన్యతలో నిలుచున్నాను ॥ 2 ॥
అందుకే నేను అభిషేకముతో ఆనందించుచూ
పరవశమొందుచున్నాను ॥ 2 ॥
॥ నను పిలిచినవాడు ॥

# 12. యెహోవ నా కాపరి

పల్లవి:- యెహోవ నా కాపరి నాకులేమి కలుగలేదులే ॥ 2 ॥
పచ్చికగల చోటుల్లో పరుండ చేయును
శాంతికరమగు జలముల యొద్దకు నన్ను నడుపును ॥ 2 ॥
॥ యెహోవ ॥

1. గాఢాంధకారపు లోయలలో నేను నడిచినను
దేనికి నేను భయపడక ఉందును ॥ 2 ॥
నాతోనే ఉన్నది నాదేవుని బాహువు
ఏ శత్రువు రాకుండ నన్ను కాయుచున్నది ॥ 2 ॥
॥ యెహోవ ॥

2. యేసయ్య మంచికాపరి నేను ఆయన గొర్రెను
తనవలే నన్ను చూచుకుంటాడు ॥ 2 ॥
నాకోసం నేను చింతించను ఎన్నడు
నాకోసం చింతించే నా తండ్రి ఉన్నాడు ॥ 2 ॥
॥ యెహోవ ॥

3. చిరకాలము దేవుని సన్నిధిలో నేను ఉండెదను
సంతోషించుచు నేను గంతులేసెదను ॥ 2 ॥
కృపా క్షేమములే నా వెంట వచ్చును
నా ప్రాణానికి ఆయనే సేద తీర్చును ॥ 2 ॥
॥ యెహోవ ॥

## 13. చెల్లెమ్మ నా చెల్లెమ్మ

**పల్లవి:** దిగులు పడకు భయపడకు చెల్లెమ్మా
నా చెల్లెమ్మా చెల్లెమ్మా - ఓ చెల్లెమ్మా ॥ 2 ॥
దిక్కులేని దాననని - నిలువనీడ లేనే లేదనీ ॥ 2 ॥
దిక్కెవరు నాకు ఉన్నారని ........ ॥ దిగులు ॥

1. కట్టుకున్న వాడేమో - కాలయముడని
కన్న బిడ్డలను నేను - పోషించలేనని ॥ 2 ॥
కాటి కెళ్ళి పోవాలని - కన్నీళ్ళూ విడుచుచు
మరణాన్ని నీవు వెతకొద్దె చెల్లెలా ॥ 2 ॥
విత్తని పక్షులను పోషించే యేసయ్యా
నీ బ్రతుకు బండిని యేసయ్య నడుపును ॥ 2 ॥

2. నీకున్న ఆదారం - నీ పెనిమిటి
నిన్ను విడచి - వెళ్ళి పోయాడా ॥ 2 ॥
గుప్పెడంత గుండెకు - కొండంత గాయమై
లోకమంతా నీకు చీకటాయెనా ॥ 2 ॥
ప్రభువైన యేసు క్రీస్తు నిన్ను హత్తుకొని
కన్న తండ్రిలా నిన్ను చూచుకుంటాడు ॥ 2 ॥

3. ఆడజన్మ నాకెందుకు వచ్చిందని
తలచి వగచి నీవు కృంగుచుంటివా ॥ 2 ॥
వేదనతో నీవు సోకించుచూ
మనసంతా నీకు ముక్కచెక్కలాయెనా ॥ 2 ॥
నిను పుట్టించిన నా యేసయ్యా
కడవరకు నీతో ఉండును ॥ 2 ॥

4. సృష్టిలోన స్త్రీ జన్మ విలువైనది
స్త్రీ నుండి లోకానికి సృష్టికర్త వచ్చెను ॥ 2 ॥
ప్రాణంపెట్టి పాపులకై మరణించిన యేసు
తిరిగి లేచి మొదట స్త్రీకే కనిపించెను ॥ 2 ॥
రక్తమిచ్చి కొన్న తన సంఘానికి
వధువు సంఘము అని పిలిచాడమ్మ ॥ 2 ॥

# 14. దయగలిగిన యేసయ్యా

పల్లవి:- దయకలిగిన యేసయ్యా... నీ
కళ్ళలోన కరుణను చూపి
కఠినమైన నా హృదయం కరిగించినావయ్యా ॥2॥

1. నీ ద్వారా మేలులు పొంది నిన్ను నేను నమ్మించితిని
నీవెవరో తెలిసి కూడా ఎరుగనని బొంకితినయ్యా ॥2॥
కరుణారస భరితుడా - కోపమేమి చూపక
కరుణతోనే నన్ను - నీ కౌగిట చేర్చితివి ॥2॥
॥దయ॥

2. తండ్రి నీ ఇంట నుండి ఎంతో ప్రేమనుభవించి
క్రమశిక్షణ తాళలేక నీకు దూరమైతినయ్యా ॥2॥
ప్రేమాపరిపూర్ణుడా - నన్ను త్రోసివేయక
ప్రేమతోనే మరలా - నీ ఇంటికి పిలిచితివి ॥2॥
॥దయ॥

3. పూర్వమందు నిన్ను నేను హింసించి దూషించితిని
నీవెవరో తెలియకనే నీ సంఘమును చెరిపితినయ్యా ॥2॥
కృపా సంపూర్ణుడా - నా కన్నులు తెరిపించి
కృపతోనే నన్ను - నీ సేవకు పిలిచితివి ॥2॥
॥దయ॥

## 15. నా సంపదల గని

**పల్లవి :** నా సంపదల గనివి నీవయ్యా
నా యేసయ్యా సర్వస్వం నీవేనయ్యా ॥ 2 ॥
సమాధాన రాజా సంబరాలు చేయుచూ
గళమెత్తి పాడుకొందును నిన్నేనా
హృదయములో కొలుచుకొందునూ... ॥ 2 ॥

1. ఏ దీవెన నోచుకోని ఈ దీన దరిద్రునికై
ధనవంతుడైన నీవు దరిద్రునిగ దిగివచ్చి ॥ 2 ॥
శ్రీమంతుడా సిలువలో మరణించి
సిరికంటే మిన్న అయిన కృప కుమ్మరించినావయ్యా...
॥ 2 ॥

2. ఏ జ్ఞానము లేని ఈ వెర్రివాని ప్రేమించి
అనంత జ్ఞాని నీవు బోధకునిగ దిగివచ్చి ॥ 2 ॥
సత్ బోధకుడా సత్యమును నేర్పించి
లోక జ్ఞానులెరుగని దైవ జ్ఞానమిచ్చినావయ్యా...
॥ 2 ॥

3. ఏ అభిషేకము లేక ఫలియించని నన్ను చూచి
పరిశుద్ధాత్ముడా నీ వర్షముతో నను తడిపి ॥ 2 ॥
నిజమైన ద్రాక్షవల్లి నీతో నను అంటుకట్టి
ఆశించిన అభిషేకము నాకిచ్చిన నా యేసయ్యా...
॥ 2 ॥

## 16. సన్నుతించెద

**పల్లవి** : సన్నుతించెద నిన్ను - మేలులెన్నో
చేసి నన్ను తృప్తి పరచిన నా యేసయ్యా ॥ 2 ॥
నా ఊహకందని నీ ప్రేమకు ఏమివ్వగలను యేసయ్యా ॥ 2 ॥
సన్నుతించెద నిన్నూ ॥ 2 ॥

1. నీ రక్తము నాకై చిందించి
నా దోషములన్ని క్షమియించి
నీ ప్రేమను నాపై కురిపించి
నా సంకటములను కుదిరించి ॥ 2 ॥
కరుణకటాక్షములను నాకు
కిరీటముగా ధరించితివి ॥ 2 ॥
॥ సన్నుతించెద ॥

2. నీ వాక్యపు ఖడ్గము నాకిచ్చి
నా వ్రేళ్లకు యుద్ధము నేర్పించి
నీ నీతి నియమములు బోధించి
సిద్ధ మనసును తొడిగించి ॥ 2 ॥
రక్షణ శిరస్త్రాణము నాకు
కవచముగా ధరించితివి ॥ 2 ॥
॥ సన్నుతించెద ॥

3. నీ పరిశుద్ధాత్మను నాకిచ్చి
ఆత్మలో పరవశమొందించి
నీ సంఘక్షేమమును ఆశించి
నీ కృపావరములను నాకిచ్చి ॥ 2 ॥
కృపా కనికరములను నాకు
కిరీటముగా ధరించితివి ॥ 2 ॥
॥ సన్నుతించెద ॥

## 17.కోకొల్లలుగా

**పల్లవి** : కోకొల్లలుగా ఉన్నారు కోట్లాది జనులు యేసయ్యా
వేధనతో రోధనతో దు:ఖముతో బాధలతో ॥ 2 ॥

1. అపవాది చేతిలో ఎందరో చిక్కారు
త్రాగుడికి వ్యభిచారానికి బానిసలయ్యారు ॥ 2 ॥
చేతులెత్తి మ్రొక్కుచూ... నీకే మొర పెడుచున్నాను ॥ 2 ॥
వారిని విడిపించే దేవాతి దేవుడు నీవయ్యా ॥ 2 ॥

2. కాపరిలేని గొఱ్ఱెలవోలె ఎందరో ఉన్నారు
కాలుజారే స్థలములలో లక్షలకొలదిగ ఉన్నారు ॥ 2 ॥
ఎవరికి మ్రొక్కిన వ్యర్థమే... నీకే మొరపెడుచున్నాను ॥ 2 ॥
వారిని కాపాడే కరుణామయుడవు నీవయ్యా ॥ 2 ॥

3.ఎవరికి వారే వచ్చిన దేశం మరచిపోయారు
ఒకరికి ఒకరు తెలియకుండ నరకములో పడుచున్నారు॥ 2 ॥
ఎలుగెత్తి నేను ఏడ్చుచూ... నీకే మొరపెడుచున్నాను ॥ 2 ॥
వారిని రక్షించే కృపామయుడవు నీవయ్యా ॥ 2 ॥

## 18. సాగిపోదును

**పల్లవి :**సాగిపోదును యేసయ్యా - శుభప్రదమైన నిరీక్షణతో ॥2
నీ సింహాసనము ఉన్న సీయోనుకు
ఆ పరిశుద్ధులు నివసించే పట్టణమునకు ॥ 2 ॥
సాగిపోదును యేసయ్యా...

1. కరువులు ఖడ్గాలు ఎదురైనా
కాసులు కాంతాలు శోధించినా ॥ 2 ॥
జయించిన నీవు నా తోడు ఉండగా ॥ 2 ॥
నీ జయమే నా విజయము నా యేసయ్యా ॥ 2 ॥

2. నిందలు నిట్టూర్పులు ఎదురైనా
స్వార్థ ప్రియులే నన్ను శోధించినా ॥ 2 ॥
దీర్ఘశాంతుడా నీవు నాలోనె ఉండగా ॥ 2 ॥
నీ శాంతమే నా ప్రశాంతత నా యేసయ్యా ॥ 2 ॥

## 19. ఆరాధించెద

**పల్లవి** :ఆరాధించెద ఆత్మతో సత్యముతో ॥2॥
రాజ్యాలనేలే రారాజువు నీవని
నా యేసురాజా భూపతుల కధిపతివి నీవేనని ॥2॥

అ.ప : రాజా రాజా నా యేసు రాజా
భూపతుకదిపతివి నీవేనా రాజా ॥2॥

1. ఆశ్చర్యకరుడవు నీవు - ఆలోచన కర్తవు నీవు ॥2॥
బలవంతుడైన దేవా - నిత్యుడగు మా తండ్రీ ॥2॥
సమాధాన కర్త...
వేల్పులలో నీ సాటి కనిపించరే
నా స్తుతి స్తోత్రం నీకేనయ్యా ॥2॥
॥ రాజా ॥

2. అద్వితీయుడవు నీవు - ఆదరణ కర్తవు నీవు ॥2॥
ఇమ్మానుయేలు దేవా - ప్రేమగల మా తండ్రీ ॥2॥
విమోచన కర్త...
వేల్పులలో నీ సాటి కనిపించరే
నా స్తుతి అర్పణ నీకేనయ్యా ॥2॥
॥ రాజా ॥

3. అల్ఫా ఓమెగయు నీవు - ఆమేన్ అను వాడవు నీవు
వాక్యమైన దేవా - కరుణగల మా తండ్రీ ॥2॥
సర్వసృష్ఠి కర్తా...
వేల్పులలో నీ సాటి కనిపించరే
నా స్తుతి ఆరాధన నీకేనయ్యా ॥2॥
॥ రాజా ॥

## ౨౦. మధురం మధురం

**పల్లవి** :మదురం మదురం మదురం
యేసు నామమే మదురం ॥ 2 ॥
జయము జయము జయము
యేసు రక్తమే జయము ॥ 2 ॥
యేసు నామమే మధురం - యేసు రక్తమే జయము ॥ 2 ॥

1. జన్మపాపములు అన్నిటిని
యేసు రక్తము కడుగును
కర్మ పాపములు అన్నిటిని
యేసు రక్తము కడుగును ॥ 2 ॥
మనమింక పాపులమై యుండగనే - యేసు మరణించి ॥ 2 ॥
ఉగ్రత నుండి మనలందరిని - రక్షించెను యేసు ॥ 2 ॥
॥ మదురం ॥

2. ప్రతి వ్యాది బాధలు అన్నిటిని
యేసు స్వస్థత పరచును
బంధకాలలో ఉన్న వారిని
జీవ వాక్యమే విడిపించును ॥2॥
సాతాను బలము అంతటినీ - సిలువలో అణిచేసి ॥2॥
పునరుద్ధాన బలమందరికి ఇచ్చెను యేసు ॥2॥
॥ మదురం ॥

# 21. నా సిలువను నేను

**పల్లవి** :నా శిలువను నేను ఎత్తుకొని
నీ శిలువ నీడలో సాగెదను ॥ 2 ॥
నాగటి మీద చెయి పెట్టితిని
ఎన్నడు వెనుకకు తిరుగనయ్యా
నీవుంటే నాకు చాలునయ్యా
నీ కృప నాకుంటే చాలునయ్యా ॥ 2 ॥
॥ నా శిలువను ॥

1. అగమ్యగోచరమైన దారులు ఎదురైనా
అలసట పైబడిన - అంధకారమే దారి మూసిన ॥2॥
యేసయ్యా నీవు - నడిపిస్తావు
నా యేసయ్యా నీవు - నడిపిస్తావు ॥ 2 ॥
॥ నా శిలువను ॥

2. అనుకునే ఆధారం నా బ్రతుకున కరువైన
నిరాశ - నిస్పృహలు నను కలువరపెడుతున్నా ॥ 2 ॥
యేసయ్యా నీవు - నాతోడున్నావు
నా యేసయ్యా నీవు - నాతోడున్నావు ॥ 2 ॥
॥ నా శిలువను ॥

3. బాధలు వడగండ్లై - నా వీపున కొడుతున్నా
కలహపు ప్రియులంతా - కందిరీగలై కుడుతున్నా ॥ 2॥
యేసయ్యా నన్ను - నీలో దాచావు
నా యేసయ్యా నన్ను - నీలో దాచావు ॥ 2 ॥
॥ నా శిలువను ॥

## 22. నిన్ను తలచి

పల్లవి: నిను తలచి నను నేను మరచి
నీ సాక్షిగా ఇల నే బ్రతుకుచుంటిని ॥ 2 ॥

అ.ప: యేసయ్యా..... నీ కృప లేక నే బ్రతుకలేను
నా యేసయ్యా నీ కృప లేక నే బ్రతుకలేను ॥ 2 ॥

1. జీవము లేని దైవారాధనలో
నిర్జీవ క్రియలతో మృతుడనైతిని ॥ 2 ॥
జీవాధిపతివై నా జీవితానికి
నిత్యజీవము నొసగిన యేసయ్యా ॥ 2 ॥
॥ నిను తలచి ॥

2. దారే తెలియని కారుచీకటిలో
బ్రతుకే భారమై నలిగిపోతిని ॥ 2 ॥
నీతి సూర్యుడా ఎదలో ఉదయించి
బ్రతుకే వెలుగుతో నింపిన యేసయ్యా ॥ 2 ॥
॥ నిను తలచి ॥

3. సద్గుణశీలుడా సుగుణాలు చూచి
హృదిలో నేను మురిసి పోతిని ॥ 2 ॥
సుగుణాలు నాలో చూచుటకే నీవు
సిలువలో నాకై నలిగిన యేసయ్యా ॥ 2 ॥
॥ నిను తలచి ॥

# 23. దిగులు చెందకే

పల్లవి: దిగులు చెందకే మనసా - యేసు రాజే
నీ విమోచకుడై నీతోడు ఉన్నాడు నిన్ను
విడువకున్నాడు ॥ 2 ॥

1. ఆదరణలేక గాలివానతో
కొట్టబడినదాన ఆ.. ఆ.. ఆ.. ॥ 2 ॥
నీ లాంజనములతో నీ కట్టడలను
ఆయనే కట్టుచున్నాడు. ఆయనే కట్టుచున్నాడు.
॥ దిగులు ॥

2. లోకమంతా నిను ద్వేషించినా
కోరుకున్నాడు ॥ 2 ॥
నీవు సిగ్గుపడిన స్థలములోనే నీ తలను
పైకెత్తుచున్నాడు.. నీ తలను పైకెత్తుచున్నాడు
॥ దిగులు ॥

3. తల్లి మరచిన తండ్రి విడచినా
నిను తూలనాడిన ॥ 2 ॥
నీ మీద జాలితో యేసు రాజే
నిను చేరదీశాడు.. నిన్ను చేరదీశాడు
॥ దిగులు ॥

## 24. నిన్న నేడు రేపు

పల్లవి: నిన్న నేడు రేపు ఒకటే రీతిగా
నీ కృప నాకుంటే చాలు యేసయ్యా ॥ 2 ॥
అ.ప: ఏ స్థితిలో నైన నేను సాగిపోదునయ్యా ॥ 2 ॥

1. గాడాంధకారపు లోయలైనను
క్రూర మృగాల అడవులైనను ॥ 2 ॥
అగాధ జలములు ఎదురైనా
అగ్ని గుండమే ఏడంతలైనా ॥ 1 ॥
॥ నిన్న నేడు ॥

2. ఐగుప్తు సైన్యము వెనుకతరిమిన
ఎఱ్ఱ సముద్రమే ఎదురునిలిచిన ॥ 2 ॥
యెరికో గోడలు అడ్డు తగిలిన
శత్రు సైన్యమే ఎదురునిలిచిన ॥ 1 ॥
॥ నిన్న నేడు ॥

## 25. దుమ్మును ధూళిని

పల్లవి: దుమ్మును ధూళిని నీటి మీద బుడగను
తుఫాను గాలిలో దీపమునై యుంటిని ॥ 2 ॥

1. అబ్బా అని నిన్ను నేను పిలిచినవెంటనే
నా కుమారుడా అని హత్తుకుంటివే ॥ 2 ॥
సదాకాలం నాతోనే ఉన్న యేసయ్యా
సాగిలపడి నేను నీకు మ్రొక్కెదనయ్యా ॥ 2 ॥
॥ దుమ్మును ॥

2. మట్టి నుండి తీయబడిన మాణిక్యం వోలె
లోకము నుండి నన్ను విడిపించితివి ॥ 2 ॥
కరుణామయుడా నాకు కృప చూపావు
బంగారు వీధుల్లో నడిపించుటకు ॥ 2 ॥
॥ దుమ్మును ॥

3. విశ్వానికి నీవు యజమానివి
నాకేమో నీవు కన్న తండ్రివి ॥ 2 ॥
ఎంత భాగ్యమో నాకు ఎంత భాగ్యమో
నీ బిడ్డగ పుట్టినందుకెంత భాగ్యమో ॥ 2 ॥
॥ దుమ్మును ॥

# 26. ఉన్నతమైనది

పల్లవి: ఉన్నతమైనది నా యేసు ప్రేమ
అందరిని ఒకలాగే ప్రేమించే ప్రేమ ॥ 2 ॥
అ.ప కరుణామయుడు నా యేసు
దయామయుడు నా ప్రభువు

1. కులగోత్రాలల్లో బేధాలుంటాయి
నా యేసు ప్రేమలో ఏ భేథము లేదండి ఈ.. ఈ... ॥ 2 ॥
బీదలను ధనికులను
యేసు రూపంతో రూపించియున్నాడు ॥ 2 ॥
భూమి అంతట మనుషులును పోషించుచున్నాడు ॥ 2 ॥
సృష్టికర్త నా యేసే సృష్టికి మూలం నా ప్రభువే ॥ 1 ॥
॥ ఉన్నతమైనది ॥

2. రాజులు జ్ఞానులు కదలివచ్చారు
నా యేసు ప్రేమలో పాపము చూపుటకు ॥ 2 ॥
చదివారు చూశారు
యేసు ప్రేమలో ఏపాపము లేదని ॥ 2 ॥
పశ్చాత్తాపముతో యేసుని నమ్మి కన్నీళ్ళు విడిచారు ॥ 2 ॥
సత్ పురుషుడు నాయేసే సత్ బోధకుడు నా ప్రభుయే ॥1॥
॥ ఉన్నతమైనది ॥

3. మానవకోటిని దేవుడు ప్రేమించి
నా యేసు మోసెను ఈ లోక పాపములు ॥ 2 ॥
సొగసును తన స్వరూపమును
మానవకోటికి పంచిపెట్టాడు ॥ 2 ॥
మానవ పాపమే శిలువగమారి యేసయ్యా మోశాడు
పాపరహితుడు నాయేసే రక్షణ కర్త నా ప్రభువే ॥ 2 ॥
॥ ఉన్నతమైనది ॥

## 27. నేను పాడుచు

**పల్లవి: నేను పాడుచు స్తుతి గానమే చేసెద**
**నా ఆత్మలో ప్రహర్షించి**
**నా ప్రభువా నిన్ను నేను ఆరాధించెదా ॥ 2 ॥**

1. శ్రమల గల ఆకోరు లోయను
నిరిక్షణా ద్వారముగా మార్చి నందున ॥ 2 ॥
నా బంధకాలు అన్నిటిని తెంచినందున
రెండంతల మేలుతో నింపినందున ॥ 2 ॥
॥ నేను ॥

2. కన్నీళ్ల బాకా లోయను
దీవెనల వర్షముతో నింపినందున ॥ 2 ॥
నీ అభిషేక వర్షముతో తడిపినందున
ఫల భరితముగా నన్ను మార్చినందున ॥ 2 ॥
॥ నేను ॥

3. భయపరచె ఏలాలోయను
విజయధ్వనులుగా నీవు మార్చినందున ॥ 2 ॥
నిత్యమైన వాత్సల్యము చూపినందున
కృప వెంబడి కృపతో నను నింపినందున ॥ 2 ॥
॥ నేను ॥

# 28. స్తోత్రార్హుడా

ప॥ స్తోత్రార్హుడా నా యేసయ్యా
స్తుతి పాడుచు నిన్ను కొనియాడనా ॥ 2 ॥

1. పరిశుద్ధుడ నిత్యనివాసి
మహోన్నత స్థలములలో నివసించువాడ ॥ 2 ॥
నలిగిన మా ప్రాణాలను ఉజ్జీవింపజేసి
ఈ దీనులు మధ్యలో నివశించుచుంటివే ॥ 2 ॥
॥ స్తోత్రార్హుడా ॥

2. సమీపించరాని తేజస్సులో
అమరత్వము కలిగిన జ్యోతిర్మయుడా ॥ 2 ॥
శ్రేష్టమైన ప్రతియీవిని మాకిచ్చినావే
నీ సోత్తుగా మమ్ము చేర్చినావే ॥ 2 ॥
॥ స్తోత్రార్హుడా ॥

3. అదృశ్యుడా అభిషిక్తుడా
కెరూబుల మధ్యలో ఆసీనుడా ॥ 2 ॥
మహిమతో నీవు దిగివచ్చు సమయాన
ఈ ధీనులనందరిని సిద్ధపరచుమా ॥ 2 ॥
॥ స్తోత్రార్హుడా ॥

# 29. ఈ స్థితిలో ఉన్నా

ప॥ ఈ స్థితిలో ఉన్నా నంటే ఇంకా బ్రతికున్నానంటే
నీ కృప... నీ కృప... నీ కృపా ... ఇదీ నీ కృపా ॥ 2 ॥

1. కష్టకాలమందు నా చెంతచేరి
కన్నీళ్ళు తుడచి నన్నాదరించినది ॥ 2 ॥
నీ కృపా... నీ కృపా... నీ కృపా ... ఇది నీ కృపా ॥ 2 ॥
॥ ఈ స్థితిలో ॥

2. మూర్ఖులగు ఈ తరముకు నన్ను వేరుచేసి
పరలోక పౌరత్వం నాకు ఇచ్చినది ॥ 2 ॥
నీ కృపా... నీ కృపా... నీ కృపా ... ఇది నీ కృపా ॥ 2 ॥
॥ ఈ స్థితిలో ॥

3. దేవ దూతలే చేయని ఈ దివ్య సేవను
అల్పుడనైనా నాకు అప్పగించినది ॥ 2 ॥
నీ కృపా... నీ కృపా... నీ కృపా ... ఇది నీ కృపా ॥ 2 ॥
॥ ఈ స్థితిలో ॥

# 30. మమతానురాగాలు

పల్లవి : తరాలు మారిన యుగాలు మారిన

తరగవులే నా యేసుని మమతానురాగాలు ॥ 2 ॥

1. యెరుషలేము నుండి యెరికోకు దిగి వెళ్ళుచు

దొంగ చేతిలో చిక్కి గాయాల పాలయిన వేళ ॥ 2 ॥

పడియున్న చోటుకే దిగి వచ్చిన ఈ

మమతానురాగాలు మారిపోవునా ॥ 2 ॥

॥తరాలు॥

2. ముప్పై ఎనిమిది యేండ్ల నుండి పడియున్న వ్యాధిగ్రస్తుడు

దిక్కులేక అభాగ్యుడై అలమటించు సమయాన ॥ 2 ॥

పడియున్న చోటుకే నడిచొచ్చి లేపిన

మమతాను రాగాలు మారిపోవున ॥ 2 ॥

॥తరాలు॥

3. తండ్రి ఆస్తి అంతయు వేశ్యలతో తినివేసి

భ్రష్టుడై కన్నీళ్లతో తిరిగొచ్చె సమయాన ॥ 2 ॥

ఎదురెళ్లి కౌగిలించి ముద్దాడిన ఈ

మమతాను రాగాలు మారిపోవునా ॥ 2 ॥

॥తరాలు॥

## 31. నా యేసయ్యా

పల్లవి : నా యేసయ్యా నిను ఆరాధింతును
ఆత్మతో మనస్సుతో నా హృదయముతో
కీర్తింతును నిను ఘనపరతును
ఆరాధింతును నిను స్తుతియింతును

1. ఇశ్రాయేలీయులు యెరికో చుట్టు తిరగుచూ
అలసి సొలసి సొమ్మసిల్లక
ఆత్మతో మనస్సుతో హృదయముతో ॥2॥
నిను ఆరాధించగా
యెరికో గోడ బ్రద్ధలై కూలిపోయెను
॥ నా యేసయ్యా ॥

2. పౌలుశీలలు బొండపు సంకెళ్ళలో ఉండగా
భాదలో శ్రమలో కృంగిపోక
ఆత్మతో మనస్సుతో హృదయముతో ॥2॥
నిను ఆరాధించగా
చెఱసాల కంపించి సంకెళ్ళు ముక్కలాయెను
॥ నా యేసయ్యా ॥

# 32. ఆకాశమందు

పల్లవి : ఆకాశమందు నీవు నాకు ఉండగా
లోకములో దేనినైనా ఆశించను ॥ 2 ॥
ఈ లోకములో దేనినైనా ఆశించను ॥ 1 ॥
నాది కాని ఈ లోకము నాకెందుకాశ
నాది పరలోకము అదే నా ఆశ ॥ 2 ॥
॥ఆకాశమందు॥

1. ప్రేమించిన నీవే నా యేసయ్యా
శిక్షించిన నీవే నా యేసయ్యా ॥ 2 ॥
నా దిక్కు నీవే నా యేసయ్యా
నా యెడల నీ చిత్తము నెరవేర్చుము ॥ 2 ॥
॥ఆకాశమందు॥

2. నీ దుడ్డు కర్రతో నన్ను దండించి
నీ దండముతో నన్ను ఆదరించుము ॥ 2 ॥
నా పైన అధికారము నీ కున్నది
నా యెడల నీ చిత్తము నెరవేర్చుము ॥ 2 ॥
॥ఆకాశమందు॥

3. ఈ లోక బంధాలు కొంత కాలమే
పరలోక బంధాలు కల కాలము ॥ 2 ॥
నీ రాజ్యములో నేనుండాలి
నా యెడల నీ చిత్తము నెరవేర్చుము ॥ 2 ॥
॥ఆకాశమందు॥

# 33. పరవశించుచున్నది

పల్లవి : పరవశించుచున్నది నా మదియెంతో
నీవు చేయు క్రియలు నేను చూచినపుడు ॥ 2 ॥
కోరస్: ఆ... హో.... హో ఆనందించెదను
తేజో నివాసులతో చేరి సంతోషించెదను ॥ 2 ॥

1. ఇంతవరకు నేను చూడలేదు ఎన్నడూ
ఇంత మహా అద్భుతకార్యములు ॥ 2 ॥
నీ శక్తి నీ బలము ఎంతో గొప్పవి
కరతాళధ్వనులతో నిన్ను స్తుతియింతును ॥ 2 ॥
॥ఆ... హో.... హో॥

2. బలమైన దేవుడా పరాక్రమశాలి
నీ ముందు ఏది నిలువగలదు దేవా ॥ 2 ॥
నీ బల కార్యములు చాలా గొప్పవి
నా ప్రాణాత్మదేహముతో నిన్ను ఘనపరతును ॥ 2 ॥
॥ఆ... హో.... హో॥

3. సర్వశక్తిమంతుడా నీకు సములెవ్వరు
వీరాధివీరుడా పరాక్రమ ధీరుడా ॥ 2 ॥
నీ ఘనకార్యములు ఎంతో గొప్పవి
ఇహమందు పరమందు నిన్ను ఆరాధించెదను ॥ 2 ॥
॥ఆ... హో.... హో॥

# 34. బ్రతిమాలుచున్నది

పల్లవి : బ్రతిమాలు చున్నది నా యేసు ప్రేమ
దినదినము నిన్ను బ్రతిమాలుచున్నది ॥ 2 ॥
వీధి వీధి తిరిగి నీ ఇంటికొచ్చి
పదే పదే నిన్ను బ్రతిమాలుచున్నది ॥ 2 ॥
॥బ్రతిమాలు॥

1. లోక స్నేహము దేవునితో వైరము
ఆ స్నేహము నీవు విడువాలని ॥ 2 ॥
పరమునుండి దేవుడు ధరణికి వచ్చి
తనతో స్నేహం చేయమనుచు ॥ 2 ॥
పదే పదే నిన్ను బ్రతిమాలుచు
చేతులు చాచి పిలుచుచున్నాడు ॥ 2 ॥
॥బ్రతిమాలు॥

2. పాపిగానే నీవు ఉన్నప్పుడు
క్రీస్తు యేసు నీ కొరకే మరణించెను ॥ 2 ॥
శిక్షనుండి నిన్ను తప్పించాలని
పరలోక పౌరత్వం ఇవ్వాలని ॥ 2 ॥
పదే పదే నిన్ను బ్రతిమాలుచు
చేతులు చాచి పిలుచుచున్నాడు ॥ 2 ॥
॥బ్రతిమాలు॥

3. ఏ యోగ్యత లేని నిన్ను పిలచి
దివ్యమైన తన సేవను అప్పగించెను ॥ 2 ॥
లోక భోగాలకు బానిస కాక
లోకమంత సువార్తను ప్రకటించాలని ॥ 2 ॥
పదే పదే నిన్ను బ్రతిమాలుచు
కన్నీళ్లతో నిన్ను అడుగుచున్నాడు ॥ 2 ॥
॥బ్రతిమాలు॥

## 35. జయశీలుడా

పల్లవి : జయశీలుడా నా యేసయ్యా

మృతిని గెలిచి లేచిన విజయశీలుడా ॥ 2 ॥

కోరస్: హల్లెలూయా మృత్యుంజయుడా - హల్లెలూయా విజయశీలుడా

1. నీ పుణ్యకార్యమే కృపాదానమై

జీవప్రదమైన నీతి కలుగజేసెనె ॥ 2 ॥

నీ తోనే నాకు సమాధానమిచ్చి ॥ 2 ॥

కృపాసనము నొద్దకు నన్ను చేర్చెనె ॥ 2 ॥

॥హల్లెలూయా॥

2. పరిపూర్ణమైన పరిశుద్ధుడవై

జగమంత వెలుగుచున్న నీతిసూర్యుడా ॥ 2 ॥

నీ వెలుగే నాకు నిత్య జీవమై ॥ 2 ॥

పరిశుద్ధ ఆత్మతో నన్ను నడుపుచుంటివే ॥ 2 ॥

॥హల్లెలూయా॥

3. సూర్యుడస్తమించనిది నీ రాజ్యము

దగదగ మెరయుచుండె నీ కాంతితో ॥ 2 ॥

తేజోవాసులకు అదే నిత్య స్వాస్థ్యము ॥ 2 ॥

ఆ రాజ్యము నను చేర్చుటే నీ సంకల్పము ॥ 2 ॥

॥హల్లెలూయా॥

# 36. మనసా నీకెందుకే

పల్లవి : మనసా నీకెందుకే ఇంత భయము

నిను ప్రేమించె యేసు నీతోనే ఉండగా ॥ 2 ॥

నీ కొరకు సిలువలో ప్రాణమివ్వలేదా

తనచేతి నీడలో నిన్ను దాయలేదా ॥ 2 ॥

॥మనసా॥

1. చిన్నదోనె పయనము కొనసాగగా

పెద్దతుఫానెరేగి అలలు కొట్టగా ॥ 2 ॥

నా ప్రభువును వేడగా గాలి అణగలేదా ఆ..ఆ...ఆ...

ఆ చిన్నదోనె గమ్యానికి చేరలేదా ॥ 2 ॥

॥మనసా॥

2. నాయీనను ఊరిలో బిడ్డ చనిపోగా

దిక్కెవరని ఆ తల్లి తల్లడిల్లగా ॥ 2 ॥

నా ప్రభువు ఆమెపై జాలి చూపలేదా ఆ..ఆ...ఆ...

పాడె దించి ఆ బిడ్డను బ్రతికించలేదా ॥ 2 ॥

॥మనసా॥

## 37. జగములనేలే

పల్లవి : జగముల నేలే యేసయ్యా
నా జీవన దాతవు నీవయ్యా ॥ 2 ॥
నా జీవిత గమ్యము నీవయ్యా

1. అబ్రహాము దేవుడా నా ఆధారము నీవే
ఇస్సాకు దేవుడా నా సిరి సంపద నీవే ॥ 2 ॥
నన్ను నడిపించువాడవు నీవే
నన్ను దీవించువాడవు నీవే ॥ 2 ॥
॥జగముల॥

2. యాకోబు దేవుడా - నా సహాయకుడవు నీవే
యోసేపు దేవుడా - నా తోడున్న దేవుడ నీవే ॥ 2 ॥
నా సహాయపు రాయివి నీవే
నన్ను ఘనపరచువాడవు నీవే ॥ 2 ॥
॥జగముల॥

3. అల్ఫా ఓమేగా - నా ఆరాధనా నీకే
పరిశుద్ధపావురమా - నా అభిషేక తైలము నీవే ॥ 2 ॥
నా జీవితగమ్యము నీవే
నా పరిశుద్ధ శిఖరము నీవే ॥ 2 ॥
॥జగముల॥

# 38. మహాదేవుడా

పల్లవి: మహాదేవుడా మహోన్నతుడా
నాయెడల నీకృప ఇంత అధికమా
నీప్రాణ త్యాగమును మరువగలనా ॥2॥

1. అపవాది నోటినుండి విడిపించినావయ్యా
నాగాయములన్ని కడిగి స్వస్థపరచినావయ్యా ॥2॥
నీ కావలికోటకు ననుపిలిచినావు
నీ కంటిపాపగా కాచుచుంటివి ॥మహా॥

2. నాపాపముచేత నేను చచ్చియుండగా
నీప్రాణమిచ్చి నన్ను బ్రతికించినావయ్యా ॥2॥
నీజీవపు కోటకు నను పిలిచినావు
సమృద్ధి జీవముతో నింపినావయ్యా ॥మహా॥

3. మట్టినుండి నన్ను పైకి లేపినావయ్యా
నను కడిగి రాజవస్త్రమిచ్చి నావయ్యా ॥2॥
నీరాజకోటకు నను పిలిచినావు
నీ రాజదండము చాపినావయ్యా ॥మహా॥

4. క్రమమెరుగని నన్ను నీవు చేరదీసినావయ్యా
నీఆజ్ఞల మార్గములో నన్ను నడుపుచుంటివి ॥2॥
నీయాజక కోటకు నను పిలచినావు
ఉపదేశ క్రమమును నేర్పినావయ్యా ॥మహా॥

## 39. సర్వశక్తిమంతుడా

పల్లవి: సర్వశక్తిమంతుడా సర్వలోక నాదుడా
నీ మహాబలమే సాటిలేనిది ॥2॥

1. ఆకాశము మహా ఆకాశము నీ నిర్మాణములు
జేనతో వాటిని కొలువగలిగిన వాడవు నీవు ॥2॥
ఉద్ధండ స్వరముతో గద్దించగా ఆ.....ఆ....... ॥2॥
కంపించవా అవి దద్ధరిల్లవా ॥2॥
నక్షత్రరాసులన్ని సాగిలపడవా
॥సర్వ॥

2. కలిగియున్నవన్నియు నీవలనే కలిగియున్నవి
నీవు లేకుండా ఏదియు ఇలలో కలుగలేదు ॥2॥
నీవు చేయుక్రియలు గంభీరములు ఆ...ఆ.... ॥2॥
భీకరములు అవి శూరకార్యములు ॥2॥
అడ్డగించు బలము ఎవరికున్నది
॥సర్వ॥

## 40. స్తుతినేను పాడెద

పల్లవి: స్తుతినేను పాడెద నా యేసయ్యా
ఈ దీనుని మొర నీవు ఆలకించవా ॥2॥

కోరస్: ఆలకించవా ప్రభు ఆలకించవా
ఆలకించి నన్నునీవు ఆదరించవా ॥2॥

1. అనేకులకు నేనేమో ఒకవింతనూ
అయినా నీవే నాకు ఆశ్రయదుర్గం ॥2॥
నడువలేను యేసయ్యా నడిపించవా
నాజీవిత కాలమంత తోడుండవా ॥2॥
॥స్తుతి॥

2. తల్లిగర్భమునందు నేనుండగా
నీకన్నులు నన్నుచూచి ఎన్నుకున్నవి ॥2॥
నేను పుట్టిన నాటినుండి నేటివరకు
నాదేవుడు నీవై నన్నాదుకొంటివి ॥2॥
॥స్తుతి॥

3. ఇబ్బందుల కొలిమిలో నేనుండగా
కరుణచూపి నీవునన్ను లేవనెత్తవా ॥2॥
నీఆత్మ నాలో నింపుముదేవా
ఆత్మబలము చేత నన్ను నడిపించవా ॥2॥
॥స్తుతి॥

# 41. జీవము ఉన్న నా యేసయ్య

పల్లవి: జీవము ఉన్న నా యేసయ్యా
నిన్ను ఆరాధించే నేను ధన్యుడనయ్యా ॥2॥
జీవము లేని వాటికి ఎందరో మ్రొక్కుచు
జీవమున్నదని వారు భ్రమ పడుచున్నారు. ॥2॥

1. మనుషులు చేసిన ప్రతిమాలన్నీ
ఆరాధనకు యోగ్యమైనవి కానే కావయ్యా ॥2॥
మనుషులను చేసినది నీవే యేసయ్యా
ఆరాధనకు యోగ్యుడా వందనాలయ్యా ॥2॥
॥జీవము॥

2. జగతికి పునాది వేయకముందే
క్రీస్తులో నన్ను నీవు ఎన్నుకున్నావు ॥2॥
ఇంత విలువ ఉన్నదని నాకు తెలియదే
నిన్ను నమ్ముకున్నాకే తెలుసుకున్నాను ॥2॥
॥జీవము॥

3. ఈపామరుడే పాటలుపాడగా
దూతలతో నీవు సంతోషిస్తావు ॥2॥
నాలో ఊపిరి ఉన్నంతకాలము యేసయ్యా
నిన్ను గూర్చి పాడకుండ ఉండలేనయ్యా ॥2॥
॥జీవము॥

## 42. ఓ దైవమా

పల్లవి: ఓదైవమా నన్ను విడిచి పోవద్దూ
ఇంటిపైన ఒంటిగా పిచ్చుకవలె ఉన్నాను ॥2॥

1. మనసంతా వేదనతో గుండె కోయుచున్నది
మనస్సువిప్పి మనుషులతో నేను చెప్పలేను ॥2॥
మనసున్నా యేసురాజా మరుగైనది నీకు లేదు ॥2॥
నన్ను గమనించుమా నాతోనె ఉండుమా ॥2॥
॥ఓదైవమా॥

2. నలుదిక్కుల నావారు నన్ను విడిచిపోయిరి
మరపురాని ఆశలు వేదించుచున్నవి ॥2॥
వేదనతో నాగుండె బరువెక్కి పోయెనె ॥2॥
రాత్రంతా నేను కుమిలి కుమిలి పోతున్నా ॥2॥
॥ఓదైవమా॥

3. ఆదరణె కరువాయె ఆశలే కోల్పోయి
దిక్కుతోచకా నేను దిగులు చెందుచున్నాను ॥2॥
సాదువును నేను దేవా సహాయం చేయవా ॥2॥
సమీపించి నన్ను నీవు పరిశోధించుమా ॥2॥
॥ఓదైవమా॥

## 43. శ్రమలైనా ఎన్ని భాదలైనా

పల్లవి: శ్రమలైనా ఎన్ని భాదలైనా
నిందలైనా ఎన్ని హింసలైనా
నీప్రేమ నుండి నన్నెడబాపలేవులే ॥2॥

కోరస్: నాప్రభువా ఈ బ్రతుకు నీకు సొంతము ॥2॥

1. కరువు కాలమందు నాపోషకుడవునీవై
జబ్బుపడిన సమయములో వైద్యుడనీవై ॥2॥
నాబాధ్యతలన్ని నీవు భరియించితివి
నాప్రభువా ఈ బ్రతుకు నీకు సొంతము ॥2॥
॥శ్రమ॥

2. ఒంటరిగా నున్నవేళ స్నేహితుడవు నీవై
కాలుజారు సమయములో కాపరినీవై ॥2॥
నీప్రేమ చేతనే నన్ను విడువకుంటివి
నాప్రభువా ఈ బ్రతుకు నీకు సొంతము ॥2॥
॥శ్రమ॥

3. అజ్ఞాన సమయములో బోధకుడవు నీవై
మందమతిగ నున్నవేళ యజమానుడనీవై ॥2॥
నన్ను గద్దించి నన్ను హెచ్చించితివి
నాప్రభువా ఈ బ్రతుకు నీకు సొంతము ॥2॥
॥శ్రమ॥

# 44. నన్ను ప్రేమించినావు

పల్లవి: నన్ను ప్రేమించినావు నా చేయి విడువక
నాతోడు నీవుంటే చాలు...
యేసయ్యా ఆ... ఆ... ఆ... నీ ప్రేమ నాకుంటే చాలు... ॥2॥

1. ప్రకృతియే వికృతమైన
అంధకారమే ముందు నిలిచినా ॥2॥
నా ముందు నడచెదవు యేసయ్యా ॥2॥
భయమేమి లేదు నాకింక ఇలలో ॥2॥
॥ నన్ను ॥

2. వ్యాధి బాధలు కృంగదీసిన
కఠిన శ్రమలు ధ్వజములెత్తిన ॥2॥
కల్వరివైపు నే చూచెదా ॥2॥
నా చింత తీర్చుము నా యేసయ్యా ॥2॥
॥ నన్ను ॥

3. విడువను ఎన్నడు ఎడబాయనని
అభయమిచ్చిన నా యేసయ్యా ॥2॥
శాశ్వతమాయెను నీప్రేమా ॥2॥
నా చేయి విడువని నా యేసయ్యా ॥2॥
॥ నన్ను ॥

# 45. నా ప్రార్ధన ఆలకించిన

పల్లవి: నాప్రార్ధనాలకించినా పరలోకపు తండ్రి
నీపాద పద్మములు విడువలేనయ్యా ॥2॥

1. గతిలేని స్థితిలో నీసన్నిధి చేరి
నాస్థితిని అంతటిని విన్నవించగా ॥2॥
కరుణామయుడా నన్ను కాదనలేక
నా కృప నిన్నెన్నడు విడువదంటివే ॥2॥
॥నా॥

2. బలహీన స్థితిలో నీసన్నిధిచేరి
బలమిమ్మని నిన్ను నేను వేడుకొనగా ॥2॥
కృపగల దేవా కృంగిన నను చూచి
నాకృప నీకింకను చాలునంటివే ॥2॥
॥నా॥

3. ఒట్టిపాత్రగానే నీసన్నిధి చేరి
ఏమిలేని వాడనని విలపించగా ॥2॥
అభిషిక్తుడా అనాదగా విడువక
వాగ్ధాన ఆత్మతో ముద్రించితివె ॥2॥
॥నా॥

## 46. నీవే నీవే

పల్లవి: నీవే నీవే ఆశ్చర్యకార్యాలు చేయువాడవు
ఆశ్చర్య కార్యాలు బహు ఆశ్చర్యముగా చేసి ॥2॥
మా తలలు పైకెత్తె దేవుడనీవే

అ.ప: నీవే నీవే ఆశ్చర్యకార్యాలు చేయువాడవు
నీవే నీవే బహు ఆశ్చర్యకార్యాలు చేయువాడవు

1. ఫరో గర్వము నేలమట్టుకు అణచి
ఇశ్రాయేలు ప్రజలను విడిపించితివే ॥2॥
వాగ్ధాన భూమినే స్వాస్థ్యముగా ఇచ్చి
నీ పిల్లల తలలను పై కెత్తితివే ॥2॥
॥ నీవే ॥

2. మిద్యానీయుల సైన్యము ఇసుక రేణువుల వలె
ఇశ్రాయేలు సైన్యమును చుట్టుముట్టగా ॥2॥
ఎన్నికే లేని గిద్యోనును నిలిపి
ఆయుధాలు లేకనే హతమార్చితివే ॥2॥
॥ నీవే ॥

3. యుద్ధశూరుడైన గొల్యాతు గర్వించి
జీవము గల సైన్యమును తిరస్కరించగా ॥2॥
బాలుడైన దావీదును నీ ఆయుధముగ మార్చి
ఫిలిష్తీయుల గుండెలను వణికించితివే ॥2॥
॥ నీవే ॥

# 47. నా ఆధారము

పల్లవి: నా ఆధారము నీవే యేసయ్యా
నా గురి నీపై నిలుపుకొంటినయ్యా ॥2॥

1. కష్టకాలమందు కన్నీరు విడచి
నీ ఆశ్రయము కోరుకున్న వెంటనే ॥2॥
నా దరిచేరి నన్నాదరించి
నీ కౌగిలిలో నను చేర్చుకుంటివే ॥2॥
॥ నా ఆధారము ॥

2. వెనుకున్న వాటిని నేను మరచిపోయి
ముందున్న బహుమతికై పరుగెత్తుచున్నాను ॥2॥
విశ్వాసమునకు కర్త జయశీలుడా యేసు
నీ ముఖము చూచుచు పరుగెత్తుచున్నాను ॥2॥
॥ నా ఆధారము ॥

# 48. యేసయ్యా నిను గూర్చి

ప॥ యేసయ్యా నిను గూర్చి నా ధ్యానమే
నా మదిలో రేగెనే ఉల్లాసమే ॥2॥

1. శృతిలేని వీణ ఓలే
నా హృదయం మూగబోగ ॥2॥
నీ జీవ వాక్యపు మాటతో
నా హృదయము పాడెను సరిగమలు ॥2॥
॥ యేసయ్యా ॥

2. ఏ రాగము రాని వాడనై
మౌనముగా నేనుంటిని ॥2॥
నీవు సిలువలో చూపిన ప్రేమయే
నా మదిలో రేపెనె రాగము ॥2॥
॥ యేసయ్యా ॥

3. పాడెద నూతన గీతములు
నీ ప్రేమను నేను ధ్యానించుచూ ॥2॥
నీ శాశ్వత కృపను తలపోయుచూ
నీ చల్లని ఒడిలో ఒదిగెదను ॥2॥
॥ యేసయ్యా ॥

# 49. కన్నులెత్తుచున్నాను

ప॥ కన్నులెత్తు చున్నాను నీవైపే
నా ఆధారము నీవేనని ॥2॥

కోరస్: యేసయ్యా నా యేసయ్యా నా ఆధారము నీవేనయ్యా

1. గువ్వవలె నేను మూల్గుచు వున్నాను
నా హృదయ స్వరముతో నీ కొరకై ॥2॥
నీవు వస్తావని విడిపిస్తావనీ
విడిపించవా నా యేసయ్యా ॥2॥
॥ యేసయ్యా ॥

2. బాధతో నా గుండె నిండియుండగా
ఆదరణకై నేను విలపించగా ॥2॥
కన్నీళ్లే నాకు అన్నపానమాయెను
విడిపించవా నా యేసయ్యా ॥2॥
॥ యేసయ్యా ॥

3. నా శ్రమ నన్ను పిండుచుండగా
నిందలే నన్ను కృంగదీయగా ॥2॥
వణుకుచున్నవి నా ఎముకలు
విడిపించవా నా యేసయ్యా ॥2॥
॥ యేసయ్యా ॥

## 50. యెహోవా యీరే

ప॥ యెహోవా యీరే నా పోషకుడా

కోరస్: నీ కృప నాకు చాలునయ్యా

1. ఆపదలెన్నో నను చుట్టగా
అలమటించి నేనేడ్వగా ॥2॥
ఆపదకాలములో నమ్మదగిన సహాయకుడా
నా ఆపదకాలములో నమ్మదగిన సహాయకుడా ॥2॥
॥ నీ కృప ॥

2. నిరాశ చెరలో నేనుండగా
నా ఆశజ్యోతివి నీవైతివే ॥2॥
అభిషేక తైలముతో నా దీపమెలిగించినావే
నీ అభిషేక తైలముతో నా దీప మెలిగించినావే ॥2॥
॥ నీ కృప ॥

3. నా చూపులన్నియు నీవైపే
నా ఆశలన్నియు నీ మీదనే ॥2॥
ఆశలు తీర్చె యేసయ్యా నీ కన్నా నాకిలలో యెవరయ్యా
నా ఆశలు తీర్చె యేసయ్యా నీ కన్నా నాకిలలో యెవరయ్యా
॥ నీ కృప ॥

# 51. కనుమరుగై పోయారు

ప॥ కనుమరుగై పోయారు కోట్లాది జనులు
నిజదేవుడైన యేసయ్యను విడచి ॥2॥
విద్యావంతులెందరో జ్ఞానులెందరో
రాజ్యాలను పాలించిన రాజులెందరో ॥2॥

1. నీ తల్లి కన్నది పాపములోనే
ఆ పాపమే నీకు మరణమాయెను ॥2॥
విషమిచ్చి పెంచింది ఈ లోకము..ఆ..ఆ..ఆ
విషము విరిచి రక్షించేది కల్వరి సిలువే
ఆ విషము విరిచి రక్షించేది కల్వరి సిలువే
॥ కనుమరుగై ॥

2. జన్మనిచ్చిన నీ తల్లి తల్లడిల్లినా
నమ్ముకున్న నీ భార్యే అంగలార్చినా ॥2॥
బంధువులే నిన్ను గూర్చి ప్రలాపించినా..ఆ..ఆ..ఆ
మరణాన్ని ఎవ్వరూ ఆపలేరుగా
నీ మరణాన్ని ఎవ్వరూ ఆపలేరుగా
॥ కనుమరుగై ॥

## 52. సింహాసనాసీనుడా

పII సింహాసనాసీనుడా యేసయ్యా
నీ ముఖము నే చూడ బహు ఆశయ్యా ॥2॥
ఆశతో నేను వేచియుంటినయ్యా
బహు ఆశతో నేను వేచియుంటినయ్యా

1. చీకటి నుండి విడిపించినావు
నీ వెలుగులోనికి నను చేర్చినావు ॥2॥
పరిశుద్ధుడా పావనమూర్తి ॥2॥
నీ నామమును స్తుతియించెద ॥2॥
॥ సింహాసన ॥

2. అవమానమునూ తలంచకా
బహుమానముకై పరుగెత్తెద ॥2॥
నా పరుగు నేను కడముట్టించి ॥2॥
నీ రాకకై వేచియుండెద ॥2॥
॥ సింహాసన ॥

3. మేఘారూరుఢపై రారాజుగా నీవు
దిగివచ్చే - ఆ వేళలో ॥2॥
ఆనందముతో నేనెగిసెద ॥2॥
నీ మహిమ రాజ్యములో నేచేరెద ॥2॥
॥ సింహాసన ॥

## 53. ప్రభువా నా ఆశ

ప॥ ప్రభువా నా ఆశ తీర్చవా
ఎక్కలేని ఎత్తైన కొండకు నన్ను ఎక్కించవా ॥2॥

1. ఆత్మీయతలో అభివృద్ధిని పొంది
ఆ రూపాంతర కొండపై నిలవాలని ॥2॥
జనులందరు నాలో నిను చూడాలని
నీ కోరిక నాలో తీరాలని ॥2॥
॥ ప్రభువా ॥

2. నీ పరిచర్యలో అభివృద్ధిని పొంది
కడవరకు నీ కృపలో నిలవాలని ॥2॥
ప్రతిచోట నీ ప్రేమను చాటాలని
ప్రతి మనిషిని నీ యెదుటే నిలపాలని ॥2॥
॥ ప్రభువా ॥

3. పరిశుద్ధతలో పరిపూర్ణత చెంది
ఆ సీయోను కొండపై నిలవాలని ॥2॥
నీ ప్రత్యక్షతలో నిను చూడాలని
నేను కూడా నీ వలే మారాలని ॥2॥
॥ ప్రభువా ॥

## 54. శ్రీమంతుడా

ప॥ శ్రీమంతుడా అద్వితీయ దేవుడా
రాజులకే రాజా మాపాలి దైవమా ॥2॥

అ.ప: నీవంటి దేవుడు లోకానే లేడులే
అందుకే మా స్తుతి స్తోత్రము అందుకే మా స్తుతి స్తోత్రము

1. నీ సూర్యుడింకనూ అస్తమింపడాని
నీ చంద్రుడెన్నడూ క్షీణింపడాని ॥2॥
మా దు:ఖ దినములన్నీ సమాప్తము చేసి
ఆదరణ కర్తవై వెనువెంటే నడిచితివే ॥2॥
॥ నీవంటి ॥

2 నా దూత నీకు ముందుగా వెళ్ళునని
నా సన్నిధి నీకు తోడుగ వచ్చునని ॥2॥
మా శోదన దినములన్నీ సమాప్తము చేసి
ఆలోచన కర్తవై మాతోనే నడిచితివే ॥2॥
॥ నీవంటి ॥

3. నా జనులు ఎన్నడూ సిగ్గునొందరు అని
నా ఆత్మను మీపై కుమ్మరింతును అని ॥2॥
అగ్ని అభిషేకముతో అభిషేకము చేసి
ఆత్మ వర్షుడా మాలో నివసించుచుంటివే ॥2॥
॥ నీవంటి ॥

## 55. నేను నిన్ను వేడుకొనగా

ప॥ నేను నిన్ను వేడుకొనగా
నన్ను నీవు హత్తుకుంటివే ॥2॥
నీవే నా ప్రాణము నా యేసయ్యా
నీవే నా దైవము నా యేసయ్యా ॥2॥

1. రక్తములో పొర్లుచున్న నన్ను నీవు
బ్రతకమని చెప్పావు నా యేసయ్యా ॥2॥
దిన దినము నీ కృపా తలంచుచు
కడవరకు సాక్షిగా జీవించెదను ॥2॥
॥ నేను ॥

2. నేను నేను కాను ప్రభువా
నేను నీ దానను నా యేసయ్యా ॥2॥
ఏమున్నా లేకున్నా నా యేసయ్యా
నీవు నాకు ఉంటే చాలు ప్రభువా ॥2॥
॥ నేను ॥

3. ప్రాణం పెట్టి కొన్నావు నన్ను నీవు
నేను నీ సొత్తును నా యేసయ్యా ॥2॥
కోట్లాది రూపాయలు నేనిచ్చినా
నీవిచ్చిన రక్షణా నాకు దొరుకునా ॥2॥
॥ నేను ॥

## 56. నీ కృపయే నను పిలిచినది

ప॥ నీ కృపయే నను పిలిచినది నీ కృపయే బలపరచినది
నీ కృపయే స్థిరపరచినది నీ కృపయే నడిపించినది

అ.ప: యేసయ్యా స్తోత్రములు యేసయ్యా
స్తోత్రములు స్తుతి స్తోత్రములు

1. అగాధ జలములు నీవు - ఆరిన నేలగా మార్చితివే
నీ కృప నేను వివరించలేను
నీ కృప నేను వర్ణించలేను ॥ నీ కృపయే ॥

2. అమావాస్య చీకటిని నీవు - మధ్యాహ్నము వలే మార్చితివే
నీ కృప నేను వివరించలేను
నీ కృప నేను వర్ణించలేను ॥ నీ కృపయే ॥

3. యే మంచి లేని నన్ను - కుమారుడా అని పిలచితివే
నీ కృప నేను వివరించలేను
నీ కృప నేను వర్ణించలేను ॥ నీ కృపయే ॥

## 57. మాట యిచ్చితిని

ప॥ మాట యిచ్చితిని నేను మరలా తప్పితిని
దయతో నన్ను క్షమియించు దేవా ॥2॥

1. సూర్యుడు లేనిదే భూమికి వెలుగు లేదు
నీవు లేనిదే నాకు శాంతి లేదు ॥2॥
యేసయ్యా నీవే ఆధారం
ఎవ్వరు లేరయా నాకు ఎవ్వరు లేరయ్యా ॥2॥
॥ మాట ॥

2. సిలువ లేనిదే నాకు మార్గము లేదు
శ్రమలు లేనిదే సింహాసనము లేదు ॥2॥
శ్రమలైనా కరువైనా నాకు
నీవే కావాలి నాకు నీవే కావాలి ॥2॥
॥ మాట ॥

3. ఏమి చేసినా నాకు మేలే చేస్తావు
ముందు జరిగేది అది నీకే తెలుసయ్యా ॥2॥
నా కంటే నీకే ఎక్కువ
బాధ్యత ఉన్నది నాపై బాధ్యత ఉన్నది ॥2॥
॥ మాట ॥

## 58. అతి వర్ణనాతీతుడా

పల్లవి: అతి వర్ణణాతీతుడా ఆరాధనకు యోగ్యుడా
స్తుతియింతును నిన్ను ఘనపరుతును ॥2॥

1. మొదటి వాడవు కడపటి వాడవు
ఆదియు అంతము నీవే దేవా ॥2॥
సర్వలోక ఏలికా... యేసయ్యా
కీర్తింతును నీ నామ ఘనతను ॥2॥
॥ అతి ॥

2 విశ్వమంతయు ఎరిగిన వాడవు
ఏదియు నీకు మరుగైలేదు ॥2॥
కునుకు లేని కన్నులు నీవి... యేసయ్యా
వివరింతును నీ నామ ఘనతను ॥2॥
॥ అతి ॥

3. మరపురాని మహనీయుడవు
విలువైనది నీ చరితం ॥2॥
వేల్పులలోనే లేనిది... యేసయ్యా
నీ మధుర మాధూర్య చరితము ॥2॥
॥ అతి ॥

## 59. కరుణామయుడా

పల్లవి: కరుణామయుడా కరుణించినావే
దిక్కులేని కడుపేదను ॥2॥

కోరస్: నీ కృపా ఎనలేనిది - నీ కృపా విలువైనది

1. మార్గాయాసముతో మూర్చిల్లితిని
మార్గమె తెలియక మతి తప్పితిని ॥2॥
మమతను చూపిన మహోనీయుడా
మతిని తెలిపి నిలిపినావే ॥2॥
॥ నీ కృపా ॥

2. నిందలపాలై నే కుమిలితి
నిస్పృహ స్థితిలో నే కృంగితి ॥2॥
నీ కృప చూపిన నజరేయుడా
నీ చేతితోనే నను లేపినావే ॥2॥
॥ నీ కృపా ॥

# 60. నీలోనే నేను దాగెదను

పల్లవి: నీలోనే నేను దాగెదను
నా యేసయ్యా నీతో నడచెదను

1. జలములలో బడి నే వెళ్ళినా
అపాయమేదియు రాదంటివే ॥ 2 ॥
ఆ వాక్యమే నా ఆత్మకు ధైర్యము
అందుకే నేను నీతోనే నడచెద ॥ నీలోనే ॥

2 పర్వతములు తొలగిననూ
మెట్టలు తత్తరిల్లిననూ ॥ 2 ॥
నా కృప నిన్ను విడువదని
అభయము నిచ్చిన నా రక్షకా ॥ నీలోనే ॥

3. భూమి ఆకాశము గతియించినా
నీ మాటలెన్నడూ గతియించవు ॥ 2 ॥
ఆ మాటలే జీవపు ఊటలు
ఆ ఊటలే నా దాహము తీర్చెను ॥ నీలోనే ॥

## 61. నీవే నీవే నా ప్రాణప్రియుడవు

పల్లవి: నీవే నీవే నా ప్రాణ ప్రియుడవు
నివు లేని క్షణమే అంధకారము ॥ 2 ॥
ప్రభువా నివు లేని క్షణమే అంధకారము

1. అరణ్య మార్గములో అలసిపోయి నేను
దిక్కుతోచకా భయమొందితిని ॥ 2 ॥
నా యెదుటే నిలిచి నన్నాకర్షించి
ప్రియముగా మాట్లాడితివే ప్రభువా
ప్రియముగా మాట్లాడితివే ॥ నీవే ॥

2. గాలివాన చేత కొట్టబడిన స్థితిలో
ఆదరణే లేక రోధించితిని ॥ 2 ॥
నా యెదుటే నిలిచి నా మీద జాలి చూపి
నా కృపా విడువదంటివే ప్రభువా
నా కృపా విడువదంటివే ॥ నీవే ॥

3. గాడాంధకారపు లోయలెన్నో ఎదురై
నడువలేక నేను కృంగిపోతిని ॥ 2 ॥
నా కాపరి నీవై నా త్రోవకు వెలుగై
నా చేయి విడువకుంటివే ప్రభువా
నా చేయి విడువకుంటివే ॥ నీవే ॥

## 62. నను కాయుము యేసయ్యా

పల్లవి: నను కాయుము యేసయ్యా
కడవరకు నీ కృపలో ॥ 2 ॥
నను నిలుపుము యేసయ్యా
చిరకాలము నీ సన్నిధిలో ॥ 2 ॥

1. నా వేదనలో బాధలన్నిటిలో
కాచినావే నను విడువక
ఇంత వరకు ఎబినేజరై
॥ నను కాయుము ॥

2. నా నిందలలో కృంగిన సమయములో
నిలిచినావే నా యెదుటనే
లేపినావే నీ చేతితోనే
॥ నను కాయుము ॥

3. నా అపజయములో వెరచిన సమయములో
నిలిచినావే నా పక్షమై
నడుపుచుంటివే జయధ్వనులతో
॥ నను కాయుము ॥

# 63. స్నేహమా

పల్లవి: స్నేహమా ప్రియ స్నేహమా
నను వీడని అనుబంధమా ॥ 2 ॥
అనుబంధమా ప్రియ బంధమా

1. అన్నదమ్ములే త్రోసివేసినా
బందుమిత్రులే త్రూల నాడినా ॥ 2 ॥
యేసయ్యా..... విడువలేదుగా
మరువలేను నీ ప్రేమను
॥ స్నేహమా ॥

2. నా తల్లి నన్ను మరచిన
నా తండ్రి నన్ను విడిచిన ॥ 2 ॥
చూపితివే ప్రేమానురాగం
మరువలేని ప్రేమానుబంధం
॥ స్నేహమా ॥

3. బ్రతకాలి నిన్ను పెనవేసుకొని
ప్రాణము నాలో ఉన్నంత వరకు
ఆశతో కోరుచుంటిని తీర్చవా ప్రేమా స్వరూపి
॥ స్నేహమా ॥

## 64. ఎబినేజరా

పల్లవి: ఎబినేజరా నేటి వరకు కాపాడిన నా యేసయ్యా
ఇమ్మానుయేలా నా తోడు నీవేనయ్యా

1. యెహోవారాహు నా కాపరి నీవేనయ్యా ॥2॥
నా రక్షణ నీవే నాశైలము నీవే
నా దాగు చోటువు నీవే ॥ యెబి ॥

2. యెహోవా షాలోం నా శాంతి నీవేనయ్యా ॥2॥
శాంతి జలము నిచ్చి నా సేదతీర్చి
నీ శాంతి నా కొసగినావే ॥ యెబి ॥

3. యెహోవా నిస్సీ నా విజయము నీవేనయ్యా ॥2॥
నాడాలు నీవే నా ఖడ్గము నీవే
నా విజయానికి కారణము నీవే ॥ యెబి ॥

## 65. యేసయ్యా నా అతిశయమా

పల్లవి: యేసయ్యా నా అతిశయమా
నా ఆశ నీవే నా యేసయ్యా

1. విద్యలేని పామరుడను నేను
విజయమెన్నడు ఎరుగను దేవా ॥ 2 ॥
కలిక బీదను నా యేసయ్యా
కనికరించితివా యేసయ్యా నను కనికరించితివా
॥ యేసయ్యా ॥

2. అన్యులే నను అపహసించగా
ఆత్మీయులే నను అవమానించగా ॥ 2 ॥
కన్నీరే నాకు మిగిలెను దేవా
నీదరి చేర్చితివా యేసయ్యా నను నీదరి చేర్చితివా
॥ యేసయ్యా ॥

3. నీ రెక్కలలో దాగితినయ్యా
నీ అడుగులలో నడిచెద ప్రభువా ॥ 2 ॥
నీ సాక్షిగా నేను జీవించెదను
నీ కృపలో నన్ను బలపరచుమయా
॥ యేసయ్యా ॥

## 66. ప్రభువా నీవు నాతో

పల్లవి: ప్రభువా నీవు నాతో మాట్లాడిన యెడల
నే బ్రతికి నిన్ను స్తుతియించెదను

1. ఏ నేరము చేయని దానియేలును
సింహాల గుహలో పడవేయగా ॥2॥
అది చూచిన నా యేసు కొదమ సింహమై
సింహాలను గద్దించెను దానియేలు బ్రతికెను
॥ ప్రభువా ॥

2. నీ వాక్యము ప్రకటించిన పౌలు శీలనూ
బొండవేసి బిగియించి చెఱసాలలో వేయగా ॥2॥
పాటలతో ప్రార్థించి కన్నీరు విడువగా
చెఱసాల వణికెను పౌలుశీల బ్రతికెను
॥ ప్రభువా ॥

3. నా తల్లి నను మరచిన నీవు మరువవు
నీ చేతుల మీదనే నను చెక్కుకుంటివి ॥2॥
నీ కంటి పాపగా నను కాచుచుంటివి
నీవే నాకిలలో నా సర్వం నాదేవా
॥ ప్రభువా ॥

# 67. కృపా చూపినా నా యేసయ్యా

పల్లవి: కృపా చూపినా నా యేసయ్యా
కుమిలిపోదునా నీవు నాకుండగా
కృంగిపోదునా నీవు నిలిచియుండగా ॥2॥

1. దావీదుకు చూపితివి శాశ్వతమైన కృప
నన్ను కూడ నిలిపితివి నిత్యమైన నీ కృపలో ॥2॥
ఆ కృపయే నా జీవనము
ఆ కృపయే నా ఆధారము ॥2॥
॥ కృపా ॥

2. నీ కృపవలనే నాకు రక్షణనిచ్చి
నీ సన్నిధిలో నన్ను నిలిపినావు ॥2॥
నీ సన్నిధి నా ఆధారము
నీ సన్నిధి నా నిత్యజీవము ॥2॥
॥ కృపా ॥

3. నా కృప నీకు చాలునంటివే
నీ కృపయే నాకు మహాభాగ్యము ॥2॥
నీ కృపయే నను వెలిగించెనూ
నీ కృపయే నను నడిపించెను ॥2॥
॥ కృపా ॥

## 68. యేసయ్యా నీరూపు

పల్లవి: యేసయ్యా నీ రూపు నాలో రూపించవా
నీ కృపలోనే నన్ను స్థిరపరచవా ॥ 2 ॥
కోరస్: హల్లెలూయా... ఆమెన్ హల్లెలూయా ॥ 2 ॥

1. రూపములేని రాతిని నేనై
ఎడారి భూమిలో పడియుండగా ॥ 2 ॥
శిల్ప కారుడవై రూపము చెక్కితివే
జనులంతా నాలో నిను చూడని
నీ పాద పీఠముగా నను మారని
॥ యేసయ్యా ॥

2. నను ప్రేమించి కలువరి సిలువలో
బలి అర్పణగా అర్పించు కొంటివే ॥ 2 ॥
పరిమళ వాసనగా నేనుండటకై
నిలువెల్ల నీవే నను కడుగవా
పరిశుద్ధతలో నను తీర్చవా
॥ యేసయ్యా ॥

## 69. నా హృదయములో ఉన్నది

పల్లవి: నా హృదయములో ఉన్నది ఒక కోరిక

అ.ప: నా కోరిక తీర్చవా నా యేసయ్యా ॥2॥

1. నా నోటి మాటలు నా హృదయ ధ్యానము
నా ప్రభువా నీకే ఇష్టముగా ఉండాలని ॥2॥
నీకిష్టమైన నైవేద్యమునవ్వాలని
॥ నా కోరిక ॥

2. నీ పాదపీఠమునై నీవు కోరు పద్మమునై
నా దేవా నీకే ఇష్టముగా ఉండాలని ॥2॥
నీవు భుజియించే ఫలమునై యుండాలని
॥ నా కోరిక ॥

3. పరిశుద్ధ కన్యకనై నీవు కోరు వధువునై
నా ప్రియుడా నీకే ఇష్టముగా ఉండాలని ॥2॥
యుగయుగాలు నీతోనె జీవించాలని
॥ నా కోరిక ॥

# 70. యేసయ్యా నన్ను ప్రేమించినావే

పల్లవి : యేసయ్యా నన్ను ప్రేమించినావే
నీ లాగ నన్ను ఇంకెవరు ప్రేమించలేదే ॥2॥

1. పాపినైన నన్ను నీవు కరుణించి
సాతాను బంధకాలు తొలగించి ॥2॥
నీ చల్లని రెక్కలలో నను చేర్చి
నా భారమంతయు భరియించినావే
॥ యేసయ్యా ॥

2. బలహీనుడనైన నన్ను బలపరచి
భయపడుచున్నానని వెనుతట్టి ॥2॥
నీ ప్రేమ కౌగిలిలో నను చేర్చి
నా కన్న తండ్రివై ఆదరించినావే
॥ యేసయ్యా ॥

3. ఘనహీనుడనైన నన్ను గమనించి
ఘనులైన వారితో నను ఎంచి ॥2॥
రాజులైన యాజకులలో నను చేర్చి
నీ రాజ దండము చాపితివె
॥ యేసయ్యా ॥

# 71. సాయంత్రము

పల్లవి : సాయంత్రము కష్టమొచ్చినా
రాత్రంతయు నేను కుమిలి కుమిలి యేడ్చినా
ఉదయకాలము నా యేసయ్యా
నా కన్నీరు అంతయు తుడిచివేయును
కష్టాలు అన్నియు తీరిపోవును ॥2॥

1. కారుమబ్బులు కమ్ముకొచ్చినా
గాలి తుఫానులు నన్ను చుట్టినా ॥2॥
నా యెదుటె నిలుచును నా యేసయ్యా
గాలి తుఫానులు అణగిపోవును
నా యేసుతో నేను సాగిపోదును
॥ సాయంత్రము ॥

2. అలలు లాంటి శ్రమలు ఎదురు నిలిచినా
ఐగుప్తు శత్రువులు వెనుకతరిమినా ॥2॥
నా యెదుటె నిలుచును నా యేసయ్యా
అలలపైన నా యేసు నన్ను నడుపును
ఐగుప్తు శత్రువులు మునిగిపోవును
॥ సాయంత్రము ॥

## 72. మహిమా స్వరుపుడా

ప॥ మహిమా స్వరూపుడ నా మాహారాజా
ఆరాధ్యదైవమా ఆరాధనీయుడ ॥2॥
కోరస్: మహిమా నీకే ఘనత నీకే ॥2॥

1. ఎఱ్ఱ సముద్రములో నీ మార్గమునుంచి
ఫరో సైన్యమును నీటముంచినావే ॥2॥
అగ్ని స్తంభముగా నీవు ముందు నడచి
మేఘ స్తంభముగా నీ నీడనిచ్చినావే ॥ మహిమా ॥

2. ఇశ్రాయేలు స్తుతులపై ఆశీనుడవై
యెరికో గోడలను కుప్పకూల్చినావే ॥2॥
యెర్ధాను నీటిని యేకరాశి చేసి
వాగ్ధాన భూమి నీ ప్రజలకిచ్చినావే ॥ మహిమా ॥

3. సీయోను చేర్చుటకు నన్ను పిలిచినా
మనసున్న మహారాజువు నీవే కదా ॥2॥
సంతోషగీతాలను నేను పాడుచు
సీయోను చేరుటే నాకు భాగ్యము ॥ మహిమా ॥

## 73. నా కొరకే సిలువలో

ప॥ నా కొరకే సిలువలో ప్రాణమిచ్చిన ప్రాణ ప్రియుడా
నీ ప్రేమ కౌగిలిలో నను దాచినావే
నిను విడచి క్షణమైన నే బ్రతుకగలనా ॥2॥

1. కఠినాత్ములెందరో నేరాలు మోపి అన్యాయ తీర్పు తీర్చినా
ప్రేమతోనే బలియించినావే ॥2॥
నీ జాలి ముఖమును ముద్దాడుచు
నీ పాదాలపైన తలవాల్చన ॥ నా కొరకే ॥

2. క్రూరులైన మనుష్యులెందరో కొరడాలతో నీ వీపు చీల్చినా
ప్రేమతోనే భరియించినావే ॥2॥
నీ రక్త వీపును ముద్దాడుచు
నీ పాదాలపైన తలవాల్చన ॥ నా కొరకే ॥

3. ఘోరమైన ఇనుప మేకులు నీ కాళ్ళ చేతులలో దిగగొట్టినా
ప్రేమతోనే భరియించినావే ॥2॥
నీ రక్తగాయాలు ముద్దాడుచు
నీ పాదాలపైన తలవాల్చన ॥ నా కొరకే ॥

# 74. నా జన్మ ధన్యమాయెను

పల్లవి: నా జన్మ ధన్యమాయెను
నా యేసుని నే చేరిన దినమందునే ॥ 2 ॥

1. నశియించి పోతున్న నన్ను నా యేసు
వెదకి రక్షించెను ॥ 2 ॥
నా తలుపు తట్టి నా ఇంటికొచ్చి
నాతో కలసి భోజనము చేసెను ॥ 2 ॥
॥ నా జన్మ ॥

2. ఎన్నికలేని నన్ను నా యేసు
తన కృపతో పిలిచెను ॥ 2 ॥
నా యెద్దకొచ్చి నన్ను బలపరచి
తన సేవకై అభిషేకము చేసెను ॥ 2 ॥
॥ నా జన్మ ॥

# 75. యేసు రక్తము

పల్లవి : యేసు రక్తము ప్రతి పాపము నుండి
విడిపించును - విమోచించునూ
అ.ప: జయమే మరి విజయమే యేసు రక్తము ॥ 2 ॥

1. ప్రతి మనుష్యుని కొరకై నా యేసు
కల్వరి కొండపైన బలియాయెను ॥2॥
కారుచున్నది యేసు రక్తము
కడుగుచున్నది ప్రతి మనుష్యుని పాపము ॥2॥
॥ జయమే ॥

2. మన మింకను పాపులమై యుండగానే
క్రీస్తు యేసు మన కొరకై చనిపోయెను ॥2॥
కాబట్టి క్రీస్తునందు వున్న వారికి
యేశిక్ష విధిటయును లేక పోయెను ॥2॥
॥ జయమే ॥

3. పునరుత్థానము నా యేసే
నిత్యజీవము నా యేసే ॥2॥
విశ్వసించు ప్రతివాడు నశియించకను
నిత్య రాజ్యానికి వారసుడగును ॥2॥
॥ జయమే ॥

## 76. పరలోకములో

పల్లవి: పరలోకములో ఉన్న నా యేసయ్యా
మనిషిగా మన మధ్యనకు దిగివచ్చాడమ్మా ॥2॥

1. ఆ సూర్యునైనా ఈ చంద్రునైనా
ఆకాశములో కనిపించే ఆ నక్షత్రాలైనా ॥2॥
ఈ గాలీ, నీరు వేడిని సృష్టించాడమ్మ
॥ పర ॥

2. ఈ భూమినైనా ఈ ప్రకృతినైనా
నదులైనా వాగులైనా సముద్రాలైనా ॥2॥
ఈ కొండలు లోయలు శిఖరాలన్నీ సృష్టించాడమ్మ
॥ పర ॥

3. ప్రతి మనిషినైనా కలిగియున్న దేనినైనా
కెరూబులైనా, సెరాపులైనా పరలోకమునైనా ॥2॥
సమస్తమును ఆయనే సృష్టించాడమ్మ
॥ పర ॥